ఘనంగా బాలల దినోత్సవం



కొత్తగూడెంటౌన్: చిన్నారులను అభినందిస్తున్న ఎస్పీ వినీత్

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలు పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. చిన్నారులు చీర, పంచెకట్టుతో ఉపాధ్యాయుల వేషధారణతో ఆకట్టుకున్నారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందురూరల్: ఉపాధ్యాయురాలిగా పాఠం బోధిస్తున్న విద్యార్థిని



పాల్వంచ: శ్రీచైతన్య పాఠశాలలో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



సింగరేణి(కొత్తగూడెం): సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో



జూలూరుపాడు ప్రాథమిక పాఠశాలలో..



కొత్తగూడెంఅర్బన్: శ్రీరామ స్కూల్‌లో..



ఇల్లెందురూరల్: కొమరారంలో పాఠం బోధిస్తున్న విద్యార్థి



టేకులపల్లి గ్రావిటీ స్కూల్‌లో చిన్నారుల సందడి



ఇల్లెందు: నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కొత్తగూడెంఅర్బన్: సెయింట్ జేవీఆర్ పాఠశాలలో



కొత్తగూడెంలోని సెయింట్ జేవీఆర్‌లో..



పాల్వంచ: డీఏవీ పాఠశాలలో..

మేరా నామ్ వనమా నాయక్: ఎమ్మెల్యే



పాల్వంచ: వనమాను కలిసిన సర్పంచ్‌లు సక్కుబాయి, అమర్‌సింగ్



సుజాతనగర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

సుజాతనగర్: నా పేరు వనమా నాయక్.. అంటూ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గిరిజన ఓటర్లను ఆకర్షించారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్వారం, కోయగూడెం, నరసింహాసాగర్, బేతంపూడి, జామ్లాతండా, కొత్త అంజనాపురం, పాత అంజనాపురం, సింగభూపాలెం, నాయకులగూడెం, సుజాతనగర్ గ్రామ పంచాయతీల్లో మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ.. ప్రజలే నా కుటుంబం.. అభివృద్ధి.. సంక్షేమం.. తన ఎజెండా అన్నారు. కోనేరు చిన్ని మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీని బలి చేసి తనకే కొత్తగూడెం టికెట్ కావాలంటూ కూనంనేని సాంబశివరావు టికెట్ తెచ్చుకున్నారని ఎడవల్లి కృష్ణ ఆరోపించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా సర్వారంలో ఆయన మాట్లాడుతూ.. తనకే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తానని చివర వరకు చెప్పి తనను మోసం చేశారన్నారు. రాజకీయాల్లో వనమా కురువృద్ధుడని, మంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉన్నందున వనమాను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వనమా రాఘవేందర్ రావు, భూక్యా విజయలక్ష్మి, బత్తుల వీరయ్య, మండె వీరహనుమంతరావు పాల్గొన్నారు.

వనమా వెంటే ఉంటాం..

పాల్వంచ: బీఆర్‌ఎస్ పార్టీలో వనమా వెంకటేశ్వరరావు వెంటే ఉంటామని ఇద్దరు సర్పంచ్‌లు ప్రకటించారు. సోమవారం లక్ష్మీదేవిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో కొందరు సర్పంచ్‌లు జలగం వెంకట్రావ్ వర్గంలో చేరారు. అయితే అందులో సోములగూడెం, బిక్కుతండా సర్పంచ్‌లు ముక్తి సక్కుబాయి, భూక్యా అమర్‌సింగ్‌లు మంగళవారం పాత పాల్వంచలో బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమాను కలిసి వనమా వెంటే ఉంటామన్నారు. వారు మాట్లాడుతూ.. తమను సమావేశం ఉందని పిలిచి శాలువాలు కప్పారని, జలగంకు మద్దతు పలికినట్లు చెప్పి విషయంలో వాస్తవం లేదన్నారు.

కొత్తగూడెంఅర్బన్: పేద ప్రజలకు కొరకు సంక్షేమ పథకాల అమలు బీఆర్‌ఎస్‌తో సాధ్యమని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. కొత్తగూడెం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం పట్టణంలో చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్లు, నాయకులు ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. దామోదర్, సాహేరాబేగం, విజయలక్ష్మి, విమల, అజ్మీరా సుజాత, ప్రసాద్, రుక్మాంగధర్ బండారి పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్: కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గంద్రబంధం గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాసుల వెంకట్, ముత్యాల వీరభద్రం, బరపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

తెలంగాణ రైతు రాజ్యం పుస్తకావిష్కరణ



పుస్తకం ఆవిష్కరిస్తున్న శేషగిరి

పాల్వంచ: పాల్వంచకు చెందిన ఆర్టీసీ మాజీ డ్రైవర్ బొందుల శేషగిరి తాను రచించిన బంగారు తెలంగాణ రైతు రాజ్యం పుస్తకాన్ని మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. శేషగిరి మాట్లాడుతూ.. తాను తెలంగాణ ఉద్యమంలో పని చేసినట్లు చెప్పారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత రైతు రాజ్యం తెచ్చిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతు రాజ్యంలో రైతులకు అందిస్తున్న అనేక సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని పుస్తకాన్ని రచించినట్లు తెలిపారు. రైతులకు అందిస్తున్న అనేక సౌకర్యాల వల్ల ప్రభుత్వానికి రైతులు రుణపడి ఉంటారన్నారు. కేసీఆర్ రైతులకు పెద్దన్న పాత్రవహించారన్నారు.

సమష్టి కృషితో లక్ష్యాలు సాధించాలి..

టేకులపల్లి: సింగరేణి డైరెక్టర్ (పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి మంగళవారం కోయగూడెం ఉపరితల గనిలో పర్యటించారు. ఈ సందర్భంగా కేటీసీలోని పని స్థలాలను వ్యూ పాయింట్ ద్వారా సందర్శించి పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఏరియా జీఎం జాన్ ఆనంద్‌ను అడిగి తెలుసుకున్నారు. మాట్లాడుతూ.. మ్యాన్ పవర్, యాంత్రికశక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, యంత్రాల పని గంటలను పెంచాలని, బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో ఎటువంటి అవరోధాలు ఎదురవ్వకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏరియాకు కేటాయించిన వార్షిక లక్ష్యాన్ని అధికారులు, ఉద్యోగులు సమష్టి కృషితో సాధించాలన్నారు. ప్రతీరోజు ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాలో నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉండాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించేందుకు పునరంకితం కావాలన్నారు. ఏరియా జీఎం జాన్ ఆనంద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, మేనేజర్ సత్యనారాయణ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్ శివశంకర్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి అధికారులు పాల్గొన్నారు.

షాపింగ్ మాల్ ఎదుట ఆందోళన

పాల్వంచ: అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న ఫ్యాషన్స్ షాపింగ్ మాల్ ఎదుట కార్మికులు మంగళవారం ఆందోళనకు దిగారు. బాధితులు మాట్లాడుతూ.. తమతో పని చేయించుకుని వేతనాలు అడిగితే ఇవ్వకపోగా, కొందరిని తొలగించారని వాపోయారు. దీనిపై యాజమాన్యం స్పందిస్తూ తాము సిబ్బందిని ఓ సంస్థ ద్వారా తీసుకున్నామని, సదరు సంస్థ బాధ్యులకు ఫోన్ చేస్తే స్పందించడం లేదని తెలిపారు. చివరకు ఆందోళన చేసిన 26 మందికి వేతనాలు చెల్లించడంతో వివాదం సద్దు మణిగింది.

క్లుప్తంగా

ఎన్నికల అబ్జర్వర్ తనిఖీ

టేకులపల్లి: ఎన్నికల సంఘం అబ్జర్వర్, ఐపీఎస్ స్వాపన్ సర్కార్ మంగళవారం మండలంలో పర్యటించారు. బొమ్మనపల్లిలో ఏర్పాటు చేసిన నిఘా బృందం చెక్‌పోస్టుని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంశాలు, విధివిధానాలను పరిశీలించారు. చెక్‌పోస్టు సభ్యులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. చెక్‌పోస్టు ఇన్‌చార్జ్ స్వాతి, సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్‌ఐ రమణారెడ్డి, పోలీసు, చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి టీడీపీ మద్దతు

జూలూరుపాడు: కాంగ్రెస్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్‌కు జూలూరుపాడు మండల టీడీపీ మద్దతు తెలిపింది. మంగళవారం మండల కేంద్రంలో టీడీపీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాందాస్ నాయక్‌కు మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అరెం రామయ్య, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, వడ్డే వెంకటనారాయణ, చలమల గోవిందు, రోకటి నరసింహారావు, ఎం కోటంరాజు, నిమ్మటూరి నాగేశ్వరరావు, సాయిన్ని కృష్ణార్జున్‌రావు, పెంటికల వీరబాబు, సాయిన్ని నాగేశ్వరరావు, గుత్తా రమేష్, పాదిల రామారావు, చావా వెంకటేశ్వరరావు, కొండలరావు, వెంకన్న, కోటేశ్వరరావు, యల్లంకి పుల్లయ్య, తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేయాలి

జూలూరుపాడు: జూలూరుపాడులో ప్రస్తుతం కొనసాగుతున్న తాత్కాలిక పత్తి సబ్ మార్కెట్‌ను శాశ్వత మార్కెట్‌గా ఏర్పాటు చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి ఎస్కే ఉమర్, మండల కార్యదర్శి వల్లోజి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పత్తి సబ్ మార్కెట్‌ను నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, హమాలీలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. మార్కెట్‌లో కనీస సౌకర్యాలు లేక రైతులు, హమాలీలు ఇబ్బంది పడుతున్నారన్నారు. వర్షం కురిస్తే మార్కెట్‌కు రైతులు తెచ్చిన పత్తి తడిసిపోతుందన్నారు. ఈ మార్కెట్‌కు జూలూరుపాడు మండల రైతులతోపాటు చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, కొత్తగూడెం, టేకులపల్లి, మణుగూరు, భద్రాచలం, చర్ల తదితర మండలాల రైతులు పత్తి అమ్ముకునేందుకు వస్తారని చెప్పారు. శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేయడంలో వ్యవసాయ మార్కెట్ అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందదన్నారు. ప్రభుత్వం స్పందించి శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కూరాకుల నరసింహారావు, బత్తుల గోపి, కల్తి నరసింహారావు, సురేష్, సీతయ్య, మీరా సాహెబ్, వెంటేశ్వర్లు పాల్గొన్నారు.

బాధితులకు నిత్యావసరాల పంపిణీ

జూలూరుపాడు: నిరుపేద, బాధిత కుటుంబాలకు మంగళవారం జూలూరుపాడుకు చెందిన ఇడుపుల రాజు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పాపకొల్లు, పుల్లుడుతండా గ్రామాలకు చెందిన నిరుపేదలు, బాధిత కుటుంబాలకు ఆయన నిత్యావసర వస్తువులను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మాట్లాడుతూ.. నిరుపేదలు, బాధిత కుటుంబాలు, అనాథలను ఆదుకునేందుకు తన వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కొత్తగూడెంరూరల్: సింగరేణి పాఠశాల వేదికగా ఇటీవల జరిగిన జిల్లా స్థాయి కళోత్సవంలో ప్రతిభ కనబర్చిన త్రివేణి పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. 10వ తరగతి విద్యార్థి ఎం.ప్రభాత్ ప్రథమ, 9వ తరగతి విద్యార్థులు బి.ఊర్విశాశ్రీ, పి.తనీష్ కుమార్‌లు ద్వితీయ, బి.నిఖిలాస్య తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాలల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్‌లు మంగళవారం పాఠశాలలో అభినందించారు. కార్యక్రమంలో సీఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్,వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటు వేయండి: హరిప్రియ



ఇల్లెందు రూరల్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ



బయ్యారం: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరిప్రియ

ఇల్లెందురూరల్/టేకులపల్లి: గడిచిన ఐదేళ్లుగా నియోజకవర్గ పరిధిలో అమలైన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని చూసి ప్రస్తుత ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుపై నిర్ణయం తీసుకోవాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కోరారు. ఇల్లెందు, టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆమె ప్రచారం చేశారు. ఆయా గ్రామాల కూడళ్లలో హరిప్రియ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 90 శాతం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని, అన్ని గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం వచ్చిందని తెలిపారు. గోదావరి జలాలను అందించేందుకు చేయాల్సిన పనులు టెండర్ల దశలో ఉన్నాయని చెప్పారు.

అలాగే, బస్‌డిపో, ఐటీఐ కళాశాలను సాధించుకున్నామని, ప్రభుత్వాస్పత్రిని వంద పడకలుగా అప్‌గ్రేడ్ చేయించగా.. మరింత అభివృద్ధి కోసం తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా హరిప్రియ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు శీలం రమేష్, ఖమ్మపాటి రేణుక, బండారు వెంకన్న, బండారు శ్రీనివాస్, పూనెం లింగమ్మ, ఘాజీ, నారాయణ, గిన్నారపు రాజేష్, కుంజ కృష్ణ, అలెం కౌసల్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక...

బయ్యారం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి హరిప్రియ ఆధ్వర్యాన ఆ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని, రాష్ట్రంలో రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనన్నారు. అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాతా గణేష్, నాయకులు పాల్గొన్నారు.

సింగరేణి ఆక్రమణ స్థలం స్వాధీనం

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా పరిధిలోని చుంచుపల్లి పోలీసు స్టేషన్ సమీపంలోని ఒక కంపెనీ క్వార్టర్ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టిన సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది మంగళవారం గుర్తించారు. వెంటనే ఇది సింగరేణి స్థలం అని బోర్డు ఏర్పాటు చేశారు. వివరాలు.. జీఎం కార్యాలయంలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఒక ఉద్యోగి కంపెనీ క్వార్టర్ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నాడు. విషయం తెలుసుకున్న సిబ్బంది ఇది కంపెనీ స్థలం ఇందులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హెచ్చరించి గతంలో వార్నింగ్ ఇచ్చినప్పటికీ సదరు ఉద్యోగి అక్రమ నిర్మాణాన్ని చేపట్టారు. నిర్మాణ పనులను అడ్డుకొని బోర్డును ఏర్పాటు చేశారు.

లారీ డ్రైవర్‌పై కేసు

పాల్వంచ: రోడ్డుపై లారీ నిలిపి ఓ ప్రమాదానికి కారణమైన లారీడ్రైవర్‌పై కేసు నమోదు చేశామని పోలీసులు మంగళవారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. సయ్యద్ అస్లాం ఈ నెల 9వ తేదీ రాత్రి భద్రాచలం నుంచి పాల్వంచ వైపు వస్తున్న క్రమంలో రంగాపురం వద్ద రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమదంలో అస్లాం తలకు తీవ్రగాయాలయ్యాయి. లారీ నిలిపి ఉంచడం వల్లే ప్రమాదం జరిగిందని, అస్లాం సోదరుడు సద్దాం మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఏపీ రాష్ట్రం కృష్ణా జిల్లా నందిగామ మండలం కంచాల గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ రామిరెడ్డి వీరబాబుపై హెడ్ కానిస్టేబుల్ కృష్ణ కేసు నమోదు చేశారు.

'గూడెం'కు అతిథులు అవసరం లేదు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంనకు అతిథులు అవసరం లేదని, ఎన్నికల్లో ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసంతో పోటీలో ఉన్నానని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుతో తాను కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నట్లు చెప్పారు. మన కామేష్ – మన కొత్తగూడెం కార్యక్రమంలో భాగంగా పలు వార్డుల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ.. కొత్తగూడెం నియోజకవర్గంలో జనరల్ స్థానంలో దళితుడినైన నేను పోటీ చేయడం ఇష్టం లేని ఓ వ్యక్తి తనపై తప్పుడు ఫిర్యాదులు చేశాడన్నారు. తనతో పాటు మరో 20 మందిపై కూడా ఫిర్యాదులు చేసినట్లు వాపోయారు. తనపై ట్రాఫిక్ చాలన్ రూ.135 కట్టలేదని ఫిర్యాదు చేసి ఆయన హోదాను ఆయనే తగ్గించుకున్నట్లు చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించి ఎన్నికల్లో గెలవాలని సూచించారు.

కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

సుజాతనగర్: కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని టీపీసీసీ సభ్యుడు నాగా సీతారాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మంగళవారం సుజాతనగర్‌లో కాంగ్రెస్, సీపీఐ, జనసమితి పార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కొత్తగూడెం సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, ప్రజా సమస్యల పరిష్కారంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని ఎమ్మెల్యే వనమాను ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. బాగం హేమంతరావు, లింగం పిచ్చిరెడ్డి, చింతలపూడి రాజశేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్‌లు

జూలూరుపాడు: కొమ్ముగూడెం, కరివారిగూడెం గ్రామ సర్పంచ్‌లు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్‌ఎస్‌కు చెందిన కొమ్ముగూడెం సర్పంచ్ బానోత్ శాంతిలాల్, కరివారిగూడెం సర్పంచ్ బోడా శాంతిరామ్, కొమ్ముగూడెం గ్రామ అధ్యక్షుడు భూక్యా కిషన్, సింగభూపాలెం చేపల చెరువు చైర్మన్ బానోత్ సూర్యంతోపాటు, సుమారు 200 కుటుంబాలు కాంగ్రెస్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్, జిల్లా నాయకులు, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

గోపాల్‌రావు మృతికి సంతాపం

జూలూరుపాడు: గుండ్లరేవు గ్రామానికి చెందిన కాలం గోపాల్‌రావు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఆయన భౌతికాయాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. సంతాపం తెలిపిన వారిలో నున్నా రంగారావు, కొడుమూరి కోటేశ్వరరావు, నర్వనేని పుల్లారావు, తాళ్లూరి లక్ష్మయ్య, పణితి వెంకటేశ్వర్లు, బానోత్ జగన్, మద్రి నరసింహారావు, ఎస్కే మైబూ, బోడా కృష్ణ, కాలం బాబు, చీకటి ప్రసాద్, తెల్లం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయండి: కోరం కనకయ్య



గార్ల : కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కనకయ్య



ఇల్లెందు : సమావేశంలో మాట్లాడుతున్న మువ్వా విజయ్‌బాబు

ఇల్లెందు: కార్యకర్తలంతా పదిహేను రోజుల పాటు కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా శ్రమించాలని.. ఇందులో బూత్ లెవల్ కమిటీలు కీలకంగా వ్యవహరించాలని కాంగ్రెస్ ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా విజయ్‌బాబు సూచించారు. ఇల్లెందులో మంగళవారం జరిగిన బూత్ కమిటీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్లను ఒకటికి రెండు సార్లు కలిసి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలయ్యే పథకాలను వివరించాలన్నారు. ఇదేసమయాన బీఆర్‌ఎస్ పాలనలో హామీలు విస్మరించిన తీరును విడమరిచి చెప్పాలని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య మాట్లాడుతూ.. తన గెలుపు కోసం అవిశ్రాంతంగా పోరాడాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డబ్బులతో వచ్చే వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వైఎస్సార్ టీపీ నాయకురాలు బానోతు సుజాత మాట్లాడగా గార్ల జెడ్పీటీసీ జాటోతు జాన్సీ, నాయకులు యదళ్లపల్లి అనసూర్య, డానియేల్, పులి సైదులు, గింజల నర్సిరెడ్డి, రామారావు, ములసయ్య, దేవానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

టేకులపల్లి/గార్ల: బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు టేకులపల్లి మండలం కోయగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరిన వారికి కనకయ్య కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే, గార్ల మండలంలోని సత్యనారాయణపురం, గోపాలపురం గ్రామాల నుంచి 13 కుటుంబాలు కోరం కనకయ్య సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ నాయకులు పూనెం సురేందర్, బోడ సరిత, నర్సింగ్ లక్ష్మయ్య, కాలె ప్రసాదరావు, బోడ మంగీలాల్, భట్టు విజయ్, బాయమ్మ, దారావత్ భద్రం, ఉదయ్‌కిరణ్, బిజ్జ రవీందర్, సురేష్, ప్రసాద్, రాసమల్ల నర్సయ్య, దనియాకుల రామారావు, భూక్యా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.